# ఎన్టీఆర్ బాటలో నడిచిన లీడర్ కేసీఆర్




వనం నాగయ్య, కెరటం న్యూస్ బ్యూరో

హైదరాబాద్ తెలంగాణ భవన్ లో గురువారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ అభిమాని గోపీనాథ్ అకాల మరణంతో వచ్చిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ అవకాశం ఇచ్చారని, మూడు సార్లు గోపీని ఆదరించినట్లే సునీత ను ఆదరించాలని జూబ్లీహిల్స్ ప్రజలను కోరారు. ఈ మీడియా సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరావు, కోనేరు కోనప్ప తదితరులుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ చరిత్ర చూసినట్లయితే 1983 నుంచి ఎన్టీఆర్ విధేయుడిగా, నమ్మిన బంటుగా వున్న మాగంటి గోపీనాథ్ ఆయన చివరి శ్వాస వరకు వెంట వున్నారని, నాడు ఎన్టీఆర్ తర్వాత పేదలు, బడుగు బలహీన వర్గాలు కోసం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి మరల కేసీఆర్ వెంట నడిచారన్నారు. పదేళ్లల్లో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో, హైదరాబాద్ లో కనీవిని ఎరగని అభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పట్టణం లో అభివృద్ధి చూసే మొన్నటి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ ను గెలిపించారన్నారు. నాటి బిఆర్ఎస్ పాలనతో పోల్చి చూస్తే ఇప్పుడు వున్న ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల పాలనలో ఏమి చేయలేకపోయారన్నారు.

**ఎన్టీఆర్ పేరును ఉపఎన్నికల కోసం వాడుకోవడం సరికాదు..**

ఇప్పుడు కేవలం ఉపఎన్నికలు వచ్చాయని హైదరాబాద్ లో ఎన్టీఆర్ విగ్రహం పెడతామని మాట్లడుతున్నారు వారికి ఎన్టీఆర్ ఇవాళ గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు? ఒక పెద్ద మనిషి అయితే సత్తుపల్లిలో మూడు సార్లు గెలిచి అక్కడ ఎన్టీఆర్ విగ్రహం కూడా పెట్టలేదని, అదే సత్తుపల్లి లో నేను మాజీ ఎమ్మెల్యే సండ్ర కలిసి మొదటి సారి ఎన్టీఆర్ విగ్రహం పెట్టామన్నారు. అంతే



కాకుండా తెలంగాణ రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా తాను ఎంపీ, పువ్వాడ అజయ్ మంత్రి గా వున్నా సమయం లో ఖమ్మం నడిబొడ్డు లో 60 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని మేము పెట్టాం, ఎన్టీఆర్ చరిత్రను గ్రానైట్ పై రాయించమన్నారు. అయితే ఇప్పుడు ఎన్టీఆర్ చరిత్ర ఉన్న గ్రానైట్ రాళ్లను, లైట్లు తొలిగించారని ఇది చాలా బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఎన్టీఆర్ పేరు వాడుకుంటున్నారని వారికీ నిజంగా చిత్త శుద్ధి ఉంటే వెంటనే ఎన్టీఆర్ విగ్రహానికి తొలగించిన లైట్లు, చరిత్ర రాసిన రాళ్ళు ఏర్పాటు చేయాలని నామ డిమాండ్ చేసారు.

**పార్లమెంట్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేశా - మాజీ ఎంపీ నామ**




నామ తాను మొదటి సారి పార్లమెంటరీ పార్టీ నేత గా వున్న పదిహేనవ లోక్ సభ లో పోరాటం చేసి పార్లమెంట్ లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టించడం జరిగిందన్నారు. ఆనాడు ఎన్టీఆర్ రాజకీయ బిక్ష పెట్టినారు అని మాట్లాడిన వారు ఎన్టీఆర్ ను వీడి చంద్రబాబు నాయుడు దగ్గరకు పోయి, అక్కడ నుండి ఆయనను వదిలి కేసీఆర్ దగ్గరకు పోయి, మరల కేసీఆర్ ను వదిలి పెట్టి రేవంత్ రెడ్డి దగ్గరకు పోయారన్నారు. రాజకీయ అవకాశాల కోసం అన్ని పార్టీలు తిరిగిన వారు రేపు ఏ పార్టీలో ఉంటారో తెలియదు. ఇప్పుడు ఏమో జాతి గురించి మాట్లాడుతూ, సామాజిక వర్గం మొత్తం తనవైపే ఉందని చెప్పడం సరికాదన్నారు.

**రామోజీరావు ఒంటి పై చేయపడకుండా కేసీఆర్ చూసారు**

కేసీఆర్ అందర్నీ అక్కున చేర్చుకున్నారని, తాను ఒకసారి కేసీఆర్, హరీష్ రావు దగ్గర వున్నప్పుడు రామోజీ రావును ఇబ్బంది పెట్టడానికి వేరే రాష్ట్రం నుండి కొందరు మఫ్టీలో వచ్చారని తెలిస్తే... కేసీఆర్ అంగీకరించలేదని, తెలంగాణ రాష్ట్రం నుంచి ఎవరినీ తీసుకు వెళ్ళడానికి వీలులేదని కేసీఆర్ స్పష్టంగా చెప్పారన్నారు. ఆ రోజు మహానుభావుడు రామోజీరావు ఒంటి పై చేయి పడకుండా కేసీఆర్ చేసారని, ఇది నేను కళ్లారా చూసానని నామ తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్, కేటీఆర్ సమయంలో హైదరాబాద్ పట్టణం లో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు తీర్పు ఇవ్వాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి వలన చాలా మంది ప్రజలు కరెంట్ కోతలు, నీటి కష్టాలు లేని సురక్షితమైన ప్రదేశం హైదరాబాద్ లో ఉండాలని కోరుకునేవారన్నారు. ఇప్పుడు రెండేళ్ల కాంగ్రెస్ పాలన ఎలా సాగుతుందో అందరమూ చూస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం ప్రజల్లో ఒకడిగా అహర్నిశలు పని చేసిన మాగంటి గోపినాథ్ ను ఏ విధంగా ఆదరించి గెలిపించారో అదే విధంగా మాగంటి సునీతను మంచి మెజారిటీ తో గెలిపించాలన్నారు.